### యువతి అదృశ్యంపై కేసు

రాంనగర్, డిసెంబర్ 6: కోఠి రాంపూర్‌కు చెందిన ఓ యువతి ఈనెల 5న ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. 20 రోజుల క్రితం వరకు ఆమె ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో డ్యూటీ డాక్టర్‌గా పనిచేసింది. ఆ సమయంలో రాజశేఖర్‌రెడ్డి అనే వ్యక్తితో మాట్లాడేదని, అతడి ఫోన్ నెంబర్ కూడా పని చేయకపోవడంతో సదరు వ్యక్తిపై అనుమానం ఉందని ఆమె తండ్రి ఐలయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసినట్లు వన్ టౌన్ పోలీసులు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!

★కరీంనగర్‌లోని రెనె హాస్పిటల్ ప్రక్కన వున్న వాటర్ ప్లాంట్‌లో పనిచేయుటకు వర్కర్, డ్రైవర్ కావలెను. రూం+భోజనం ఫ్రీ. సంప్ర॥ సెల్ : 7981054327, 7093413912.
NTK-316688

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-314356-All

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

# సిరిసిల్ల అభివృద్ధి ఆగదు

- ప్రతిపక్షంలో ఉన్నా.. పాలక పక్షంలో ఉన్నా ప్రజల కోసమే పనిచేస్త
- మీ విశ్వాసాన్ని నిలబెట్టుకుంట
- నన్ను గెలిపించిన మీ అందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్న
- రాజకీయాలు.. పవర్‌పాలిటిక్స్‌లో అన్ని సహజం
- ప్రజా తీర్పును గౌరవిస్తున్నం
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేటీఆర్, చిత్రంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 6 (నమస్తే తెలంగాణ): ప్రజా తీర్పును గౌరవిస్తున్నామని, ప్రతిపక్ష పాత్రలో రాణిస్తూనే.. అధికార పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టేలా ప్రజల గొంతుకై వినిపిస్తామని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ స్పష్టం చేశారు. రాజకీయాలు, పవర్‌పాలిటిక్స్‌లో అధికారం రావడం పోవడం కామన్ అని, దాని గురించి నిరాశపడి బాధపడాల్సిన అవసరం లేదని కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. ఉద్యమ స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా అందరినీ కలుపుకొని ముందుకుపోతామని, సిరిసిల్ల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. తమ పార్టీ పుట్టిందే పోరాటాల నుంచి అని, పోరాటాలు తమకేం కొత్త కాదని, కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజల పక్షాన మాట్లాడుతాం అని చెప్పారు. పెద్దపెద్ద హామీలు ఇచ్చారని, రుణమాఫీ, అందరికీ ఇల్లు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణమని చెప్పిన మాటలన్నీ ప్రజలు రాసి పెట్టుకున్నారని చెప్పారు. వచ్చిన ప్రభుత్వాన్ని ప్రజలు తప్పకుండా గమనించి జాగ్రత్తగా ఆలోచిస్తారన్నారు. ప్రభుత్వం ఎలా ఉన్నా తమ పని తాము చేసుకుంటామని చెప్పారు. ఐదోసారి ఎమ్మెల్యేగా గెలిచి అనంతరం మొదటిసారిగా బుధవారం సిరిసిల్లకు ఆయన వచ్చారు. తెలంగాణ భవన్ వద్ద రామన్నకు కార్యకర్తలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం తెలంగాణ భవన్‌లో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత పక్కనే ఉన్న కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు తమకిచ్చిన కొత్త పాత్రలో క్రియాశీలకంగా వ్యవహరిస్తామన్నారు. తెలంగాణకున్న ఒకే ఒక్క గొంతుక కేసీఆర్, బీఆర్‌ఎస్ పార్టీని ప్రజలు ఎప్పటికీ వదులుకోలేరన్న విశ్వాసం ఉందన్నారు. ఎన్నికల్లో ఇలాంటి ఫలితాలు రావడం సహజమేనన్నారు. వచ్చిన ఫలితాలను చూసి నిరాశ చెందవద్దని, ప్రత్యేక పరిస్థితిలో ఇలాంటి ఫలితాలు వచ్చాయని భావిస్తున్నానని పేర్కొన్నారు. ఉద్యమంలో నుంచి వచ్చిన పార్టీ బీఆర్‌ఎస్ అని గుర్తు చేశారు. పోరాట పంథాను పుణికి పుచ్చుకుని, కేసీఆర్ నాయకత్వంలో మొదటి నుంచి పోరాటం చేసిన పార్టీ బీఆర్‌ఎస్ ఒక్కటేనన్నారు. టీఆర్‌ఎస్ నుంచి బీఆర్‌ఎస్‌గా మారినా పోరాటం తమకు కొత్త కాదన్నారు. కేసీఆర్ సీఎంగా లేడా..? ప్రభుత్వం పోయిందా..? అంటూ కాంగ్రెస్‌కు ఓటేసిన వాళ్లు సైతం ఆవేదనతో చాలా మంది తమకు మెసేజ్‌లు, వీడియోలు పెడుతున్నట్లు తెలిపారు. ఆశించిన ఫలితాలు రాలేనందున నిరాశగా ఉండడం సహజమేనన్నారు. రెండుసార్లు అధికారం ఇచ్చిన ప్రజలకు రుణపడి ఉంటామని చెప్పారు. 39మంది ఎమ్మెల్యేలను గెలిపించిన ప్రజల విశ్వాస్వాన్ని తాము నిలబెట్టుకుంటామన్నారు. దురదృష్టవశాత్తు వేములవాడలో స్వల్ప మెజార్టీతో ఓ సీటును కోల్పోయామన్నారు. ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటూ బాధ్యత గల ప్రతిపక్షంగా పని చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, జడ్పీ చైర్‌పర్సన్ న్యాల కొండ అరుణ, నాయకులు చీటి నర్సింగరావు, బొల్లి రామ్మోహన్, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ చైర్‌పర్సన్లు జిందం కళ, రామతీర్థపు మాధవి, అన్ని మండలాల కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

#### అందరికీ ధన్యవాదాలు

సిరిసిల్లలో ఓటుకు రూపాయి ఇవ్వను.. ఓటుకు మందు పంచను.. అని చెప్పిన మాటను నిలబెట్టుకున్న. ఎవరెన్ని ప్రలోభాలకు గురిచేసినా సిరిసిల్ల ప్రజలు లొంగలేదు. అభివృద్ధి, సంక్షేమానికి ఓటేసి గెలిపించిను. నా విశ్వాసాన్ని నిలబెట్టిన ప్రతి అన్నకు.. తమ్ముడికి.. చెల్లెకు.. ప్రతి ఒక్కరికీ శిరస్సు వంచి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్న. నా గెలుపు కోసం శ్రమించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. గ్రామీణ స్థాయి నుంచి మొదలుకుని పట్టణం వరకు కార్యకర్తల నిర్విరామ కృషి వల్లే గెలుపు సాధ్యమైంది.

*- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్*


సిరిసిల్ల తెలంగాణ భవన్ వద్ద అభిమానులతో కరచాలనం చేస్తున్న కేటీఆర్

# సింగరేణిని కాపాడుకోవాల్సిన బాధ్యత యువతదే

- ఆదుకున్న సంఘాన్ని గెలిపించుకోవాలి
- టీబీజీకేఎస్‌తోనే కార్మికులకు న్యాయం
- యూనియన్ నేతల భేటీలో ఎమ్మెల్సీ, టీబీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత


హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ కవితతో టీబీజీకేఎస్ నాయకులు

రామగిరి, డిసెంబర్ 6: సింగరేణిని కాపాడుకోవాల్సిన బాధ్యత యువతదేనని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) గౌరవాధ్యక్షురాలు, బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సూచించారు. యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించామని, అదే స్ఫూర్తితో నాయకత్వ బాధ్యతల్లోనూ అత్యంత ప్రాధాన్యత ఇస్తామని హామీనిచ్చారు. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ చొరవతో సింగరేణి కార్మికుల జీవితాల్లో వెలుగులు నిండాయని, టీబీజీకేఎస్‌ను గెలిపించుకుంటేనే కార్మికులకు న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. సంస్థను నష్టాల నుంచి కాపాడిన బీఆర్‌ఎస్ అనుబంధ సంఘం టీబీజీకేఎస్‌ను కార్మికులు గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. సింగరేణి ఎన్నికల నేపథ్యంలో టీబీజీకేఎస్ అధ్యక్షుడు బీ వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య బుధవారం హైదరాబాద్‌లో కవితను కలిసి అనుసరించాల్సిన వ్యూహాలు, సన్నద్ధత గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. సింగరేణి ఉద్యోగులు, కార్మికుల్లో 50 శాతం యువతే ఉన్నదని, యూనియన్‌లో వారికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. యూనియన్ నాయకత్వంలో 66 శాతం అవకాశం కల్పిస్తామని చెప్పారు. 1998 నుంచి నిలిచిపోయిన కారుణ్య నియామకాలను కేసీఆర్ 2018లో పునరుద్ధరించి వేలాది మందిని నియమించారని గుర్తు చేశారు. కోలిండియా సంస్థలో సైతం లేనివిధంగా కారుణ్య నియామకాల ద్వారా మహిళలకు ఉద్యోగావకాశాలు కల్పించారని కొనియాడారు. జాతీయ కార్మిక సంఘాల కారణంగా పోయిన ఉద్యోగాలు బీఆర్‌ఎస్ ప్రభుత్వం టీబీజీకేఎస్ ఇప్పించిందని, ఈ ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని చెప్పారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా సింగరేణి సంస్థ నికర లాభాల్లో కార్మికులకు భారీ మొత్తంలో వాటాలను ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పడే నాటికి కార్మికులకు లాభాల్లో వాటా 18శాతం ఉండగా, కేసీఆర్ దానిని 32శాతానికి పెంచారని గుర్తు చేశారు. పదవీ విరమణ వయసు 61 ఏండ్లకు పెంచామమని, 35రోజుల పాటు సాగిన సకల జనుల సమ్మెలో పాల్గొన్న వారికి సైతం, రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ పూర్తి జీతం ఇచ్చారని ప్రస్తావించారు. క్వార్టర్స్‌లో ఉండేవారికి బేసిక్‌లో ఒక శాతం సంస్థకు చెల్లించాలన్న నిబంధనను కేసీఆర్ రద్దు చేశారన్నారు. డిపెండెంట్ ఉద్యోగం వద్దనుకుంటే ఆ కుటుంబానికి ₹25 లక్షలు చెల్లించాలన్న నిర్ణయం, కార్మికులు మెడికల్ అన్‌ఫిట్ అయితే వేతన రక్షణ కల్పించడం, సొంత ఇల్లు నిర్మించుకునే వారికి ₹10లక్షల వరకు సంస్థనే వడ్డీ భరించడం, ఐఐటీ, ఐఐఎం వంటి సంస్థల్లో చదువుకునే కార్మికుల పిల్లలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి విప్లవాత్మకమైన కార్మిక సంక్షేమ నిర్ణయాలను కేసీఆర్ తీసుకున్నారని వివరించారు. సంస్థను లాభాల బాట పట్టించడానికి, సంస్థ ఎదుగుదలకు, కార్మికుల సంక్షేమానికి ఆయన ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. సింగరేణిని కష్టాల నుంచి కాపాడిన బీఆర్‌ఎస్ అనుబంధ సంఘం టీబీజీకేఎస్‌ను కార్మికులు గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

### కేసీఆర్ ఓటమిని జీర్ణించుకోలేక
## వృద్ధుడి వేదన

- దవాఖానలో కంటతడి
- సముదాయించిన స్థానికులు
- సామాజిక మాధ్యమాల్లో వీడియో చక్కర్లు


కోరుట్లలోని ఆదిత్య దవాఖానలో రోదిస్తున్న భర్తను ఓదారుస్తున్న భార్య

కోరుట్ల, డిసెంబర్ 6: కేసీఆర్ సారథ్యంలోని బీఆర్‌ఎస్ సర్కారు ఓటమిని జీర్ణించుకోలేక ఓ వృద్ధుడు కంటతడి పెట్టుకున్నాడు. ఇన్ని రోజులు ఏ కష్టం రాకుండా తెలంగాణ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్నా కేసీఆర్ సర్కారు అధికారంలోకి రాకపోవడంపై మనోవేదన చెందాడు. కోరుట్ల పట్టణంలోని ఆదిత్య దవాఖానకు వైద్యం కోసం వచ్చిన మెట్‌పల్లి మండలం రాజేశ్వర్‌రావుపేటకు చెందిన నర్సయ్య రోదిస్తూ కనిపించాడు. ఏమైందని అతిక్ అనే యువకుడు ఆరా తీయగా, కేసీఆర్ సర్కారు ఓడి పోవడం బాధగా ఉందని అన్నాడు. అవసాన దశలో ఎంతోమందికి ప్రతి నెలా పింఛన్ అందిస్తూ జీవితానికి ఆర్థిక భరోసా కల్పించిన కేసీఆర్ పదవిలో లేడనే విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నానని కన్నీరు కార్చాడు. 'తాతా.. ఎందుకు బాధ పడుతున్నవ్. ఎమ్మెల్యేగా కల్వకుంట్ల సంజయ్ గెలిచిండు కదా.. మీకు అన్ని విధాలుగా అండగా ఉంటడు' అని సదరు యువకుడు వృద్ధుడికి భరోసా కల్పించాడు. నర్సయ్య ఆవేదనను అతిక్ తన సెల్‌ఫోన్‌లో బంధించాడు. పక్కనే ఉన్న నర్సయ్య భార్య, స్థానికులు అతన్ని ఓదార్చగా, ఇప్పుడు ఆ వీడియో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నది.